క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలోని షిలోహ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్‌ఆఫ్ హోప్ హైదరాబాద్ వారి సహకారంతో ఈనెల 16న మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు షిలోహ మినిస్ట్రీస్ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

గుర్రంపోడు : మైనార్టీ గురుకులాల్లో పనిచేసే టీచింగ్, నాన్‌టీచింగ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం జిల్లా నాయకుడు బాబా నజీరుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గుర్రంపోడులో విలేకరులతో మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని, 12 నెలలకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మైనార్టీ గురుకుల కార్యదర్శి మస్రత్ ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కాశిమల్ల శ్రీనివాస్, బండ విజయ్, సైదులు, సమీనా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల 18 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూఖ్ తెలిపారు. కళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉచిత భోజన వసతితో కూడిన ఉచిత నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు. ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రతి గ్రూపులో 40సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 30సీట్లు మైనార్టీలకు 10నాన్ మైనార్టీలకు మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. పరిసర మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు కళాశాలలో గాని, 84648 50954, 88865 08523లలో సంప్రదించాలని కోరారు.

ఉచితంగా గాలిపటాల పంపిణీ




గాలిపటాలను పంపిణీ చేస్తున్న ఎస్ఎస్‌యూఐ నాయకులు

దిండి : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం వెంకటేష్, పోలం లక్ష్మణ్, పోల వెంకటేష్, ఖాదర్, అయ్యూబ్, రామకృష్ణ, రవి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

మిర్యాలగూడ అర్బన్: అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. రైల్వే ఎస్ఐ సాలకమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ సమీపంలోని పట్టాలపై వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన నామిరెడ్డి యాదగిరిరెడ్డి (70)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంజి వెంకట శ్రీనివాస్, మిర్యాల వెంకటపతి, శ్రీనివాస్‌కుమార్, జ్ఞానేశ్వర్, రాపోలు రవి, హరికృష్ణ, సుధాకర్, శ్రీదేవి, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

నల్లగొండ: తెలంగాణ క్లస్టర్ రీసోర్స్‌పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం నల్లగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీసీఆర్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపాటి ప్రవీణ్, హమీద్, పాల్గొన్నారు.

ఘనంగా భోగి సంబరాలు



మిర్యాలగూడ అర్బన్ : భోగి మంటలు వేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



పెద్దవూర : పులిచర్లలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు



కన్నెకల్లులో చిన్నారికి భోగి పండ్లతో ఆశీర్వాదం

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి గ్రామాల్లో భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. తెల్లవారు జాము నుంచి మహిళలు ఇళ్ల ముందు తీరొక్క రంగులతో ముగ్గులు వేసి బొబ్బెమ్మలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మిర్యాలగూడ అర్బన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భోగి పండుగను పట్టణంలో ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రజలు భోగి మంటలు వేసి పలు కాలనీల్లో సందడి చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించారు.అనంతరం గోవు పేడతో గొబ్బెమ్మలు చేసి ఇంటి ముంగిట ఉంచారు.

చింతపల్లి : మండలతో పాటు మండలంలోని గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా తెల్లవారుజామున భోగి మంటలు వేసి ఇంటి ముందు రంగవల్లికలను తీర్చిదిద్దారు. మండల పరిధిలోని హోమంతాలపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించే ఎడ్ల బండ్ల ఊరేగింపునకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. పండగ సందర్భంగా రాష్ట్ర రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది.

గుర్రంపోడు : సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజు భోగి పండుగను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే ఇంటి ముందు రంగురంగుల ముగ్గలతో వీధుల్లో కోలాహలం నెలకొంది. దేవుళ్లకు నైవేథ్యాలు సమర్పించారు. ఇంటి గుమ్మాల ముందు గొబ్బెమ్మలను ఉంచారు. పట్టణాల్లో ఉంటున్నవారు పండుగకు గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

పెద్దవూర : సంక్రాంతి పర్వదినమైన మొదటిరోజు భోగి పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా,



నాగార్జునసాగర్‌లో..

పెద్దా తేడా లేకుండా వేకువజామునే భోగి మంటలను వేశారు. భోగి మంటలు చుట్టూ యువత నృత్యాలుచేశారు. ఇళ్ల ముందు తీరొక్క రంగులతో ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలను ఉంచి నవ ధాన్యాలను వేశారు. చిన్నారులకు భోగి పండ్లను పోశారు. అన్ని గ్రామాల్లో చదువులకు, ఉద్యోగ రీత్యా పట్టణాలు, వేరే ప్రాంతాలకు వెళ్లిన గ్రామస్తులు తమ స్వగ్రామాలకు రావడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. రకరకాల పిండి వంటలను చేసుకుని ఆరగించారు.

హాలియా: అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో సంక్రాంతి పండుగ మొదటి రోజు భోగిని ఘనంగా జరుపుకున్నారు. అనుముల మండలంలోని పలు గ్రామాల్లో భోగి పండుగను ఆదివారం ప్రజలు భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకుపున్నారు. చిన్న పిల్లలు పట్టణ, గ్రామాల్లోని మైదాన ప్రాంగణంలో గాలిపటాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

మాడుగులపల్లి : మండల వ్యాప్తంగా భోగి పండుగను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున వీధుల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. మహిళలు వాకిళ్లలో రంగు రంగు ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి విజ్ఞానం ప్రసాదించాలని దేవుడిని వేడుకున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల ఆటాపాట నడుమ గ్రామగ్రామాన సంక్రాంతి సందడి కనిపించింది.

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామంలో కాం



పెద్దవూర : గంగిరెద్దును పూజిస్తున్న మహిళ

గ్రెస్ నాయకుడు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి కదారి అంజలి రూ.3వేలు, ద్వితీయ బహుమతిని వీర బోయిన షామిని రూ.2వేలు, మూడో బహుమతి బొడ్డుపల్లి పద్మ రూ.వెయ్యి గెల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సాగర్‌లో సంక్రాంతి సందడి

నాగార్జునసాగర్ : సాగర్‌లో సంక్రాంతి పండుగ సందడి నెలకొంది. మకర సంక్రాతిని పురస్కరించుకొని మొదటిరోజు భోగి పండుగను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వేకువ ఝామున్నే భోగిమంటలు వేసి పాత వస్తువులు అందులో వేశారు. అలాగే యువతులు, మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేసి గొబ్బిల్లు పెట్టారు.

మిర్యాలగూడ మార్కెట్ కమిటీ రద్దు

- జీఓ నంబర్ 122 జారీ చేసిన ప్రభుత్వం
- డైరెక్టర్లకు నోటీసులు జారీ
- మార్కెట్ జేడీకి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు



అవంతీపురం వ్యవసాయ మార్కెట్

మిర్యాలగూడ : రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తూ ఈనెల 12న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ (అవంతీపురం)ను కూడా రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 122ను జారీ చేసింది. ఆ జీఓ కాపీలను మార్కెట్ అధికారులు సంబంధిత పాలకవర్గం చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లకు అందజేసి వారి ద్వారా రిసీవిడ్ కాపీని తీసుకుంటున్నారు. శనివారం ఆదివారం అధికారులు డైరెక్టర్లకు నోటీసులను అందజేశారు. దీంతో మార్కెట్ కమిటీ రద్దయినట్లు ప్రకటించారు.

రాష్ట్రంలోనే మిర్యాలగూడ మార్కెట్‌కు గుర్తింపు

తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్(అవంతీపురం)కు గుర్తింపు ఉంది. అతిపెద్ద మార్కెట్‌తోపాటు ధాన్యం అధికంగా వచ్చే మార్కెట్‌గా పేరొందింది. ప్రధానంగా ఆయకట్టుకు ప్రధాన కేంద్రంగా ఉన్న మిర్యాలగూడలో వరిపంటలు అధికంగా పండిస్తారు. ఆ ధాన్యాన్ని విక్రయించుకునేందుకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌కు ఎక్కువగా రైతులు వస్తుంటారు. రైస్ మిల్లులు అధికంగా ఉండడంతోపాటు కొనుగోలు అధికంగా చేయడంతో ఈ మార్కెట్‌కు అతి పెద్ద మార్కెట్‌గా పేరొచ్చింది. పదేళ్లగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మార్కెట్ కమిటీలను నియమించింది. తెలంగాణ వచ్చిన తరువాత నాలున్నరేళ్ల పాటు మిర్యాలగూడ మార్కెట్ కమిటీను నియమించలేదు. చివరి ఆరు నెలల కాలంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీని ఎస్టీగా రిజర్వ్ చేసింది. దీంతో చిట్టిబాబునాయక్‌ను చైర్మన్‌గా నియమించింది. రెండోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మారో ఆరు నెలల పాటు చిట్టిబాబనాయక్ బాధ్యతలు నిర్వర్తించారు.అనంతరం చైర్మన్ పదవిని జనరల్ రిజర్వ్ చేసి చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రెండేళ్ల కాలం పాటు నియమించింది. ఆ తరువాత కూడా మరో ఆరు నెలల పాటు ఆయన పదవీకాలాని పొడిగించింది. ఆయన పదవీకాలం పూర్తయిన తరువాత చైర్మన్ పదవీని ఎస్సీ రిజర్వ్ చేయడంతో ఏడాది పాటు భర్తీ చేయకుండా నిలిపివేశారు. చివరి దశలో దామరచర్ల మండలానికి చెందిన బైరం బుచ్చయ్య(సంపత్)ను చైర్మన్‌గా, కుందూరు వీరకోటిరెడ్డిని వైస్ చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతం వీరి కమిటీలను రద్దు చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.

ఇన్‌చార్జ్‌గా జేడీ మల్లేశం

అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌కమిటీ రద్దు చేసి మార్కెట్ కమిటీ పర్సనల్ ఇన్‌చార్జ్‌గా మార్కెట్ జాయింట్ డైరెక్టర్ మల్లేశంకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఈనెల 17న ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో కూడా పాలకవర్గం లేనప్పుడు ఈ మార్కెట్ కమిటీకి జాయింట్ డైరెక్టర్లే ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



అడవిదేవులపల్లి : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో గల అభయాంజనేయస్వామి వారి ఆలయ మూడో వార్షికోత్సవాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు స్వామివారికి హనుమత్ హోమాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి ఎడ్ల పందాలను ప్రారంభించారు. స్వామివారి ఆలయ వార్షికోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు, పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



మాడుగులపల్లి : అక్షింతలను ఆలయం నుంచి తీసుకెళ్తున్న భక్తులు

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం, తెప్పలమడుగు, పులిచర్ల గ్రామాలలో ఆదివారం అయోధ్య అక్షింతలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. బట్టుగూడెం గ్రామంలోని ఇష్టకామేశ్వర స్వామి దేవాయలంలో అక్షింతలకు ఆలయ ప్రధాన అర్చకులు అనంతరామశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం డప్పు వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కత్తి మహాలక్ష్మీముత్యాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కూతాటి భానుశ్రీదేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని కన్నెకల్లు గ్రామంలో రామ భక్తులు ఆదివారం ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు స్థానిక అనంత పద్మనాభస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, పిచ్చయ్య, లక్ష్మణ్ కుమార్, శ్రీరాములు, వీరయ్య, జానయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయంలో అక్షింతలకు పూజలు నిర్వహించారు. వీధుల్లో అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ నివాస్‌రెడ్డి, రాజయ్య, అనిల్‌కుమార్, రవి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండంలలోని పాల్వాయి గ్రామంలో ఆదివారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకుడు నారాయణ రెడ్డికి సముద్రాల వెంకన్న రూ.10 వేల అందించారు. గ్రామ పెద్దలు మంచికంటి వెంకటేశ్వర్లు, మణిపాల్‌రెడ్డి, సాల్వాచారి, కొండల్ రెడ్డి, పాల్గొన్నారు.

వైభవంగా గోదారంగనాథస్వామి కల్యాణం



దేవరకొండ : గోదా రంగనాథు స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేబాలునాయక్



పెద్దవూర : గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



హాలియా : ఇబ్రహీంపేటలో గోదారంగనాథ స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితుడు

హాలియా : ధనుర్మాసా ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు గోవర్ధనా శ్రీరామాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పీఈఓ కీసరి యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, చంద్రయ్య, మహేష్, కరుణాకర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

పెద్దవూర : శ్రీ విష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాసంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు గోదాదేవి కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు గోవర్ధన విజయనారసింహాచార్యులు, భక్తులు కర్నాటి సైదిరెడ్డి, లక్ష్మారెడ్డి, రేణుక, రమాదేవి, మట్టపల్లి సునిత, మిట్టపల్లి మానస, పద్మ, పుష్పమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అర్ధగిరి క్షేత్రం(మల్లెలగట్టు)లో శ్రీ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం గోదా రంగనాధుల కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. ఆలయ ధర్మకర్త కుంభం సునిత మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించగా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవరకొండ : పట్టణంలోని గరుడాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదా రంగనాథుల కల్యాణోత్సవం ఆదివారం కమనీయంగా సాగింది. ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరైన కల్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జానియాదవ్, ఎంఏ.సిరాజ్‌ఖాన్, వెంకటయ్య, కృష్ణయ్య, దేవేందర్‌నాయక్, ఎండీ.యూనూస్, శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, సైదులు, హరికృష్ణ, వెంకటేశ్‌నాయక్, బిక్కునాయక్, నారాయణనాయక్, వెంకటయ్య, మహాలక్ష్మయ్య, భరత్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శ్రీవిద్యానికేతన్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

వేములపల్లి : మండలంలోని శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో 2001–2002 విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో స్మృతులను నెమర వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే ఉపాధ్యాయులకు గౌరవం దక్కుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో మల్సూర్‌గౌడ్, బాబురావు, శ్రీనివాసచారి, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థికసాయం

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన రషీద్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో 1996–97 పదో తరగతి స్నేహితులు అందరూ కలిసి పోగు చేసిన రూ. 16,500 పెద్దదేవుల పల్లిలో రషీద్ నివాసంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులు రషీద్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. మానవత్వంతో కలసి చదువుకున్న స్నేహితునికి తోటి స్నేహితులు అందించిన సాహయాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పజ్జూరి రమేష్, బచ్చు రంగయ్య, అంబటి వెంకన్న, రమేష్ కుమార్, అన్వర్, సింగం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీరు సరఫరా చేయాలి

దిండి : మండలంలో జనాభాకనుగుణంగా మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కనకాచారి ఆదివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ సందర్భంలోనూ భగీరత నీరు సరఫరాకాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడ లేదని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో శైలేష్, విజయేందర్ రెడ్డి, కేశవులు, లక్ష్మారెడ్డి,సైదులు ఉన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



మాడుగులపల్లి : కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీఫ్లోర్ లీడర్ రాంరెడ్డి, జెడ్పీటీసీ సైదులు



కొండమల్లేపల్లి : బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన నసర్లపల్లి జట్టుకు రూ.15వేలు, రన్నరప్ జట్టుకు రూ.12వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఉట్కూరి వేమన్‌రెడ్డి, బూడిద మల్లేశ్‌యాదవ్, రమావత్ లాలునాయక్, నల్లా నరసింహ, జానయ్య, మంగ్యానాయక్, తోటపల్లి వెంకటయ్య, కొర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి

మాడుగులపల్లి : క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని ఇందుగుల గ్రామంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం జెడ్పీటీసీ సైదులుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీలు నిర్వహిస్తున్న అంబేడ్కర్ యూత్ సభ్యులను అభినందించారు. అంతకుముందు స్థానిక ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించి 'మన ఊరు–మనబడి' కార్యక్రమంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్‌రెడ్డి, కట్టా సిద్ధార్థరెడ్డి, వీవీఎస్ చారి, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, తిరుమలేష్, శేఖర్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

గుర్రంపోడు : మండలంలోని చామలేడులో దివంగత శాస్త్రవేత్త అన్నెపర్తి రాధాకృష్ణ జ్ఞాపకార్థం వారి సోదరుడు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి రాధాకృష్ణ సౌజన్య దంపతులు ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు పోటీలతో వెలుగులోకి వస్తాయన్నారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేల, మూడోబహుమతిగా రూ.వేయి లను విజేతలకు మెమెంటో తో పాటు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండెబోయిన కిరణ్, ప్రస్తుత ఎంపీటీసీ దోటి చంద్రమౌళి, ముదుసు పెద మల్లయ్య, మామిడి పెద్దులు, యాలాద్రి, మధుసూదన్ పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

చింతపల్లి : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వక్త డాక్టర్‌పద్మశ్రీ ఖాదర్‌వలీ పేర్కొన్నారు. విశ్రాంత ఇంజనీర్ల ఫోరం ఆధ్వర్యంలో చింతపల్లి మం డలకేంద్రంలోని షిర్డీ సాయి నా థుడి దేవాలయంలో చిరు ధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు ధాన్యాలైన కొర్రలు, సామలు, అరికలు, ఊదలు మరెన్నో చిరుధాన్యాలను ప్రతి రోజూ వాడడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ల ఫోరం అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, కోశాధికారి ఊరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మశ్రీ ఖాదర్‌వలీ